

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

నిబంధనలా.. తూచ్!

- పాఠశాలలను ఆనుకుని ఏర్పాటుకు సన్నాహాలు
- డిసెంబర్ 1న తెరుచుకోనున్న దుకాణాలు
- విద్యాసంస్థలు, విద్యార్థుల బెంబేలు
- కలెక్టర్, ఎక్సైజ్ ఎస్పీలకు ఫిర్యాదు
- ఆందోళనలకు విద్యార్థులు, విద్యాసంస్థల సమాయత్తం

ఇష్టానుసారంగా వైన్స్‌లకు అనుమతులు


వైన్స్ ఏర్పాటు చేసే భవనం


జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల


సురభి కాన్వెంట్ హైస్కూల్

నవతెలంగాణ - గంగాధర

విద్యాసంస్థలకు, ఆలయాలకు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేసుకోవల్సిన మద్యం దుకాణాలు నిబంధనలకు విరుద్ధంగా ఎక్సైజ్‌శాఖ అనుమతులు జారీ చేసిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. డిసెంబర్ 1వ తేదీ నుండి కొత్తగా ప్రారంభం కానున్న మద్యం దుకాణాలు గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలను ఆనుకుని ఏర్పాటు అవుతుండడంతో విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు, విద్యాసంస్థలకు విఘాతం కలిగేలా ఎక్సైజ్‌శాఖ జారీ చేసిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని, విద్యాసంస్థలను ఆనుకుని మద్యం దుకాణాలు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని సురభి కాన్వెంట్ హైస్కూల్ యాజమాన్యం, జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్స్‌పాల్, సిబ్బంది, విద్యార్థులు ఎక్సైజ్ ఎస్పీ, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు అందించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఎక్సైజ్‌శాఖ కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాల్సిన ఉన్నా అవేం పట్టించుకోకుండా అనుమతులు జారీ చేశారంటూ విద్యాసంస్థల నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. తమ పాఠశాలలను ఆనుకునే మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడతాయంటూ విద్యాసంస్థల నిర్వాహకులు,

మిగతా 2లో...



పసలేని రాహుల్ గాంధీ ప్రసంగం

- ఆధ్యాంతం విమర్శలతోనే సరి
- 6గ్యారంటీలపైనే కాంగ్రెస్ భవిష్యత్తు..
- కార్యకర్తల్లో ఉత్సాహం నింపని సభ

నవతెలంగాణ - వేములవాడ

అసెంబ్లీ ఎన్నికల ప్రచారలో భాగంగా శనివారం కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆది శ్రీనివాస్ వేములవాడలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాహుల్ హజ్రరై మాట్లాడారు. కాగా ఆయన ప్రసంగంలో ఏదో వెలితి కనిపించిందని కార్యకర్తలే చర్చించుకున్నారు. కర్ణాటకలో మాదిరిగానే, తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు, పథకాలపైనే కాంగ్రెస్ భవిష్యత్తు ఉన్నట్టుగా ఆయన ప్రసంగమంతా సాగిందనే చర్చజరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత పథకాలను అమలు చేస్తామని తెలిపారు. వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలకు ఆయన ప్రసంగంతో జోష్ నింపుతారు అనుకుంటే ఆయన పసలేదని కార్యకర్తలే బహిరంగంగా మాట్లాడుకుంటూ తిరుగు పయనమయ్యారు.. పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేశారు. భద్రతా సిబ్బందిని తొలగించారు.. కోర్టుల చుట్టూ తిరిగేలా చేశారని తీవ్రంగా విమర్శించారు. మోడీ చేతిలో కేసీఆర్ రిమోట్.. కేంద్ర దర్యాప్తు సంస్థలతో కేసీఆర్‌ను ఆయన చెప్పినట్లుగా ఆడిస్తున్నారంటూ ప్రతి అంశంలో కేసీఆర్, మోడీని విమర్శించడమే తప్ప కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందనేదే వివరించడంలో విఫలమయ్యారు. ప్రతి అంశాన్ని బీఆర్ఎస్‌కు ముడివేస్తూ ప్రసంగాన్ని కొనసాగించారు. రాహుల్ గాంధీ పర్యటన ఏంటిది.. ఆయన దేనికి వచ్చారు.. వచ్చి ఏమి మాట్లాడుతున్నారు అనేది పొంతన లేక కార్యకర్తలు, పార్టీ అభిమానులు తీవ్రంగా నిరాశకు గురయ్యారు.



నువ్వా.. నేనా..?

- సిరిసిల్ల బరిలో బీఆర్ఎస్ - కాంగ్రెస్ మధ్యే పోటీ
- కేటీఆర్ నాలుగుసార్లు వరుస విజయాలు
- నాలుసార్లు ఓడిన సానుభూతితో కెకె మహేందర్‌రెడ్డి ప్రచారం..
- గెలుపుపై ఎవరి ధీమా వారిది

నవతెలంగాణ - సిరిసిల్ల


సిరిసిల్ల నియోజకవర్గంలో ఎన్నికల వేడి రాజుకుంది. బరిలో నిలిచిన ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎవరికి వారు గెలుపు ధీమాతో ప్రచారం సాగిస్తున్నారు. మంత్రి కె.తారక రామారావు ప్రాతినిథ్యం వహిస్తున్న సిరిసిల్ల ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కేటీఆర్ ఇక్కడ నాలుగు సార్లు వరుస విజయాలను నమోదు చేశారు. కేటీఆర్ అభివృద్ధి మంత్రాన్ని జపిస్తుండగా కెకె.మహేందర్‌రెడ్డి మూడుసార్లు ఓటమితో నాలుగోసారి సానుభూతితో గట్టెక్కాలని చూస్తున్నారు. ఇక బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమరెడ్డి, బీఎస్పీ అభ్యర్థి పిట్టల భూమేష్ స్వతంత్ర అభ్యర్థి లగ్గిశెట్టి శ్రీనివాస్‌లు ఎవరికి వారు ప్రచారం జోరు పెంచారు.

కె.తారక రామారావు(బీఆర్ఎస్)

కేటీఆర్‌ది సిద్దిపేట జిల్లా చింతమడక విద్యార్హత ఎంబీఏ న్యూయార్క్ కేసిఆర్ వారసుడిగా


మిగతా 2లో...





భారత క్రికెట్ జట్టులో కొనరావుపేట యువకుడు

అండర్ 19 ఆసియా కప్ జట్టుకు ఎంపిక



నవతెలంగాణ - కోనరావుపేట : సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలలోని కొలనూరు గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షురాలు సంకినేని లక్ష్మీ రవీందర్‌రావు మనవడు అవినాష్‌రావు దుబాయ్‌లో జరగబోతున్న అండర్ 19 ఏషియా కప్‌లో భారత జట్టుకు వికెట్ కీపర్, బ్యాట్స్మెన్‌గా ఎంపికయ్యారు. ఆయన ఎంపికతో మండలానికి చెందిన పలువురు క్రీడాకారులు, యువకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో మంచి నైపుణ్యం ప్రాంతానికి గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని మాజీ జెడ్పిటిసి చిన్నమనేని శ్రీ కుమార్ అన్నారు.

నువ్వా.. నేనా..?

▸ మొదటిపేజీ తరువాయి

సిరిసిల్లలో తొలిసారి 2009లో పోటీ చేసి సమీప ప్రత్యర్థి ప్రస్తుత కాంగ్రెస్ అభ్యర్థి అప్పటి స్వతంత్ర అభ్యర్థి కెకె.మహేందర్‌రెడ్డిపై 171ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2010ఉప ఎన్నికల్లో మళ్లీ కెకె.మహేందర్‌రెడ్డిపై 67999ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2014లో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఉండి. నాస్కాబ్ చైర్మెన్‌గా పనిచేస్తున్న కొండూరి రవీందర్రావుపై 53004ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ నేత కెకె.మహేందర్‌రెడ్డిపై 80009 ఓట్ల మెజారిటీతో తారక రామారావు విజయం సాధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఐటీ పరిశ్రమలు మున్సిపల్ మైనింగ్ చేనేత జౌళిశాఖ ఎన్నారై శాఖల మంత్రిగా ఉన్నారు. ఐదవసారి తారక రామారావు సిరిసిల్ల బరిలో నిలిచారు.

కెకె.మహేందర్‌రెడ్డి(కాంగ్రెస్)

ముస్తాబాద్ మండలం నామాపూర్ వాసి హైకోర్టు న్యాయవాదిగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2001 నుంచి సిరిసిల్ల ప్రాంతంలో మహేందర్ రెడ్డి ఉన్నారు. ఆయన ఉద్యమ సమయంలో ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు ముఖ్య అనుచరుడుగా ఉండేవాడు. 2009లో జరిగిన శాసనసభ ఎన్నికలకు సంబంధించి సిరిసిల్లా టికెట్ కెకె.మహేందర్ రెడ్డికి వస్తుందని ఆశించిన సమయంలో ఆయనకు టికెట్ రాకపోవడంతోపాటు అప్పటి తెలంగాణ ఉద్యమ నేత కె.చంద్రశేఖర రావు కుమారుడిగా పేరున్న ప్రస్తుత మంత్రి కె.తారక రామారావుకు టికెట్ రావడంతో కేకే మహేందర్‌రెడ్డి 2009లో స్వతంత్ర అభ్యర్థిగా కల్వకుంట్ల తారక రామారావుపై పోటీ చేసి 171ఓట్ల స్వల్ప తేడాతో మహేందర్ రెడ్డి ఓటమి పాలయ్యాడు. 2010లో రెండోసారి కేటీఆర్‌పై మహేందర్ రెడ్డి పోటీ చేశారు. తర్వాత వైఎస్సార్సీపీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సమయంలో ఆయన కాంగ్రెస్లో చేరారు. ప్రస్తుతం మహేందర్‌రెడ్డి సిరిసిల్ల నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

నిబంధనలా.. తూచ్!

▸ మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

మద్యం దుకాణాల ఏర్పాటుకు నిబంధనలివే

మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రభుత్వం కొన్ని విధి, విధానాలు రూపొందించగా, వాటిని అనుసరించి ఎక్సైజ్‌శాఖ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. ప్రధాన రహదారులకు 220 మీటర్లు, పాఠశాలలు, ఆలయాలకు వంద మీటర్లకు పైబడి ఉంటేనే ఆయా ప్రాంతాల్లో మద్యం దుకాణాలకు అనుమతులు జారీ చేస్తారు. కాని మధురానగర్ చౌరస్తాలోని జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలకుగాని, సురభి కాన్వెంట్ హైస్కూల్‌ను ఆనుకుని, ఎంట్రెన్స్‌ల ఎదుటే దుకాణాలకు అనుమతులు జారీ చేశారంటూ ఆయా పాఠశాలల యజమాన్యాలు ఆరోపించాయి. తమ పాఠశాలలను ఆనుకుని వైన్స్‌లు ఏర్పాటు చేయొద్దని సంబంధిత పాఠశాలల నిర్వాహకులు ఎక్సైజ్‌శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు ఇచ్చారు.

స్పందన కరువు.. ఆందోళన సమాయత్తం

తమ పాఠశాలలను ఆనుకుని ఏర్పాటు చేయనున్న మద్యం దుకాణాలకు అనుమతులు రద్దు చేయాలంటూ ఇచ్చిన ఫిర్యాదులపై ఉన్నతాధికారులు స్పందించకపోవడంతో ఆయా విద్యాసంస్థల నిర్వాహకులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చేపట్టేందుకు సమాయత్తం అయ్యారు. పాఠశాలల ఎదుట మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి విద్యార్థుల చదువులతో చలగాటం ఆడడం సబబు కాదంటూ స్థానికుల మద్దతు తోడు కానుండగా, వైన్స్‌ల ఏర్పాటుకు విరుద్ధంగా ఆందోళనలు చోటు చేసుకునే అవకాశాలు లేకపోలేదు.

నిరుద్యోగులను బతికించండి



నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్

రాష్ట్రంలో బీఆర్ఎస్‌ని ఓడించి నిరుద్యోగుల జీవితాలను బతికించాలని తెలంగాణ నిరుద్యోగ రక్షణ జేఏసీ, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు మహిపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం సిరిసిల్లకు వచ్చిన ఆయన జిల్లా గ్రంథాలయంలోని విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగులను బతికించుకోవాలంటే బీఆర్ఎస్ పార్టీని ఓడించాలన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు రాక, వచ్చిన నోటిఫికేషన్లో పేపర్లు లీకేజీ కావడంతో ఎంతో మంది నిరుద్యోగ విద్యార్థులు నష్ట పోయారని, ఇటీవలే ప్రవళిక అనే నిరుద్యోగ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తుచేశారు. ఉద్యోగాలను అమ్ముకుంటూ నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు నిరుద్యోగులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రానున్న ఐదు రోజుల్లో అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దన్నారు. సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరికి రాజ్యాంగంపై అవగాహన అవసరం

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని మనకు హక్కులను, విధులను, ఆదేశిక సూత్రాలను ప్రసాదించినదనీ ప్రతి ఒక్కరు రాజ్యాంగంను అధ్యయనం చేయాలని, అవగాహన కలిగి ఉండాలని ఇంచార్జీ ప్రిన్సిపాల్ క్యాతం సత్యనారాయణ అన్నారు. ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా క్యాతం సత్యనారాయణ మాట్లాడుతూ 2015లో డాబిఆర్ అంబేద్కర్ 125 జయంతి సందర్భంగా అప్పటి నుంచి రాజ్యాంగ దినోత్సవం జరుపుతున్నారని, భారతదేశం ప్రజాస్వామ్య దేశమని గొప్ప దేశమన్నారు. పౌరనీతిశాస్త్రం అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి మాట్లాడుతూ రాజ్యాంగం రూపొందించడంలో ఎందరో నాయకులు కృషి చేశారని, అంబేద్కర్ రాజ్యాంగ ముసాయిదా కమిటి అధ్యక్షుడిగా పనిచేశారని, రాజ్యాంగం రూపొందించడానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పట్టిందన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదించబడిందని, 1956 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందని, 2015 నుండి రాజ్యాంగ దినోత్సవం నిర్వహిస్తున్నారని మన రాజ్యాంగం గొప్పదన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వాసరవేణి పర్శరాములు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని 18 సంవత్సరాలలోపు పిల్లలు తప్పు చేసినా తల్లిదండ్రులకు శిక్షలుపడే చట్టాలున్నాయన్నారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో మెలుగాలని, ఉత్తమ పౌరులుగా ఎదగాలని, రాజ్యాంగం చట్టాలను చదువాలన్నారు. క్విజ్, ఉపన్యాస పోటిలలో విజేతలైన అక్షయ, దేవిక, అలేఖ్య, సల్మాన్ బాబాలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బుట్ట కవిత, నీరటి విష్ణు ప్రసాద్, కొడిముంజ సాగర్, అగోలం గౌతమి, చిలుక ప్రవళిక బోధనేతర సిబ్బంది కె. దేవేందర్, ఎండి తాజోద్దీన్, లక్ష్మి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండారం సర్పంచ్‌పై మహిళా సంఘం ఫిర్యాదు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట



మండలంలోని గుండారం గ్రామానికి చెందిన మహిళా సంఘం సభ్యులు తమను సర్పంచ్ దూషించాడని శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులు మాట్లాడుతూ 20వ తేదిన సాయంత్రం తాము మహిళలను ఉద్దేశించి మహిళా సంఘం భవనం కావాలని అడిగామన్నారు. దీంతో సర్పంచ్ తమపై మహిళలు అనికూడా చూడకుండా దుర్భాషలాడాడని వాపోయారు. ఈ మేరకు మహిళా సంఘం నాయకురాలు గరిగే రాధ ఆధ్వర్యంలో పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఫిర్యాదు చేసివారులో మహిళా సంఘం అధ్యక్షురాలు నిమ్మశెట్టి పద్మ, ఉపాధ్యక్షురాలు మొగుటం మనవ్వ, బోడవత్ సరిత, సూది అమల, లక్ష్మి ఉన్నారు.

ప్రచారంలో బీజేపీకి నిరసన సెగ

నవతెలంగాణ - చందుర్తి



మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ శనివారం ప్రచారం నిర్వహించగా నిరసన సెగ తగిలింది. సెస్ మాజీ డైరెక్టర్ అల్లాడి రమేష్ ప్రచారాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తాను సెస్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు రైతులకు సేవ చేశానని, ఎలాంటి అవినీతికి పాల్పడలేదన్నారు. దీంతో అదే గ్రామానికి చెందిన కంబల్ల మోహినవ్వ తాను రూ.50వేలు ఇవ్వనిదే విద్యుత్ స్తంబం వేయలేదని బదులిచ్చింది. దీంతో బీజేపీ అభ్యర్థి ఖంగుతిన్నారు. ప్రచారాన్ని త్వరగా ముగించుకొని అక్కడినుంచి వెళ్లిపోయారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - బోయినిపల్లి

మండలంలోని దేశాయి పల్లె గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ వినోద్ రెడ్డి, నిమ్మ భరత్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, సంధి శ్రీనివాస్ రెడ్డి,నిమ్మ వెంకట్ రమణ రెడ్డి, శ్రీధర్, ఒంటెల భాస్కర్, లచ్చిరెడ్డి, ఉమ్మంతుల శేఖర్, చంద్రకాని రవి, కుడుకల మల్లయ్య, సత్యనారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల నుంచి వర్క్‌షెడ్ నిర్మాణాలు పూర్తి కాలే..

కార్మికుల నిరసన.. పదేండ్ల కర్మ

నవతెలంగాణ సిరిసిల్ల



పదేండ్ల నుంచి వర్క్‌షెడ్ నిర్మాణాలు ప్రభుత్వం పూర్తి చేయలేకపోయిందని నేత కార్మికులు నిరసనకు దిగారు. మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ వర్కర్ టు ఓనర్ పథకాన్ని అమలు చేయనందుకు నిరసనగా శనివారం 10సంవత్సరాల కర్మ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కార్మికునికి నాలుగు సాంచాలు ఇచ్చి ఓనర్‌గా చేస్తారని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చి 10ఏండ్లు అయినా అమలుకు నోచలేదని లాల్ బావుట చేనేత కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం వర్క టు ఓనర్ షెడ్లవద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ కార్మికులందరిని ఓనర్లుగా చేస్తామని హామీ ఇచ్చి మోసం చేశాడన్నారు. ఈ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చిన బీఆర్ఎస్ నాయకులను పవర్లూమ్ కార్మిక కుటుంబాలు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. దసరా బతుకమ్మలకు ఇవ్వాల్సిన 10శాతం సబ్సిడీని ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎన్నికలకు ముందు ఇచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల సాగరు కార్యక్రమంలో అజయ్ శేఖరు కార్మికులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - రామడుగు : ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని దేశరాజుపల్లి స్టేజి సమీపం వద్ద శనివారం రాత్రి చోటు చేసుకుంది. ప్రయాణీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వెదిర గ్రామానికి చెందిన రాళ్లబండి ప్రేమ్‌సాగర్ రెడ్డి, కరీంనగర్ నుంచి స్వగ్రామం వెదిర వైపు తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, దేశరాజుపల్లి స్టేజి సమీంలో ఆర్టీసి బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ -కరీంనగర్ : నగరంలోని కోర్టు చౌరస్తా, అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ నెల 30న జరిగే ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం వచ్చే రాజకీయ నాయకులను సమస్యలపై ప్రశ్నించాలని, నిలదీయాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ కరపత్రాన్ని పౌరహక్కుల సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి, శ్రీపతి రాజగోపాల్, నార వినోద్, బాలసాని రాజయ్య, మార్వాడి సుదర్శన్, ఉండాడి సతీష్ కుమార్ పాల్గొన్నారు.

బుక్‌లెట్ అబద్ధాల పుట్ట :మేయర్ సునీల్‌రావు

నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్ అభివృద్ధిపై బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ విడుదల చేసిన 'ప్రజలకు నివేదిక బుక్‌లెట్' అబద్ధాల పుట్ట అని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. అబద్ధాలు, అవాస్తవాలతో ప్రింట్ చేసిన ప్రజల నివేదిక బుక్‌లెట్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం కరీంనగర్‌లో విలేకరుల సమావేశంలో మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ.. కరీంనగర్ అభివృద్ధిపై రంగు రంగుల బుక్‌లెట్ విడుదల చేసే దానిపై ఉన్న శ్రద్ధ ఒక ఎంపీగా బండి సంజయ్‌కి అభివృద్ధి మీద ఉంటే బాగుండేదని ఎద్దేవా చేశారు. మీరు తెచ్చిన నిధులేంటని బండి సంజయ్‌ని నిలదీసారు. ప్రజల చేతిలో బండి సంజయ్‌కి ఓటమి తప్పదన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

- మద్యం షాపులు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు
- ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి



చెక్ పోస్ట్ వద్ద తనిఖీ నిర్వహిస్తున్న మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్

ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సూపరిండెంట్ మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహించిన అనంతరం మండలంలోని పలు మద్యం షాపులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించొద్దన్నారు. మద్యం షాపులలో రోజువారి అకౌంటు వివరాలను రిజిస్టర్ పుస్తకాలను పరిశీలించారు ఈ తనిఖీలలో సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ సాముల్ ఆనందరావు తోపాటు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైదంబండలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ముత్తారం:

మండలంలోని మైదంబండ గ్రామంలో యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ జడ్పీటీసీలు చొప్పరి సదానందం, నాగినేని జగన్మోహన్ రావు, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుచ్చంరావు, మోహన్ రెడ్డి, గోవిందుల ఆనంద్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-ముత్తారం:


అభినందిస్తున్న ప్రిన్సిపాల్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పెద్దపల్లి ఆధ్వర్యంలో అండర్ -16 క్రికెట్ టోర్నమెంట్ ఎంపిక పోటీలలో భాగంగా దరియాపూర్‌కు చెందిన ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి ఎస్‌కె.ఫర్హాన్, ఎండీ. చరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం ప్రిన్సిపాల్ వీఎస్‌వీ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి మనోహర్ రెడ్డి

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్

సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామానికి చెందిన బీజేపీ పార్టీకి చెందిన సుద్దాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ గడ్డం మహిపాల్ రెడ్డి, రేగడిమద్దికుంట ఎంపీటీసీ గడ్డం రాజమణిలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మార్కెట్ ఛైర్మెన్ బుర్ర మౌనిక- శ్రీనివాస్, ఓదెల జడ్పీటీసీ గంట రాములు, మాజీ ఎంపీపీ వేముల రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి


మాట్లాడుతున్న దాసరి మనోహర్ రెడ్డి

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్

సంక్షేమంలో తెలంగాణ నంబర్ అని ప్రజలందరూ గులాబీ పార్టీ వైపే ఉన్నారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు మూడోసారి భంగపాటేనని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం సుల్తానా బాద్ మండలంలోని పలు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశారని ప్రజలు మరోసారి నమ్మి ఓట్లు వేస్తారన్నారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని, పెద్దపల్లి లో సైతం గులాబీ జెండా ఎగురుతుందన్నారు. వారంటీ లేని పార్టీ ఆరు గ్యారెంటీలు ఇచ్చినా, 60 గ్యారంటీలు ఇచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదన్నారు.ఇంటింటా ప్రచారంలో ఎమ్మెల్యే వెంట జిల్లా రైతు సమితి కో ఆర్డినేటర్ పాల రామారావు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మార్కెట్ ఛైర్మెన్ బుర్ర మౌనిక- శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, రైతు సమితి మండల కో ఆర్డినేటర్ బోయిని రాజ మల్లయ్య, పాక్స్ ఛైర్మెన్ గడ్డం మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గుర్రాల మల్లేశం, బుర్ర రమేష్, తడిగొప్పుల శ్రీనివాస్, యూత్ సభ్యులు ఉన్నారు.

క్యాబినేట్ హోదాలో ఉన్న నన్ను చంపేస్తారట..

- బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి,జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని

మాజీ ఎమ్మెల్యేగా, జెడ్పీచైర్మన్‌గా క్యాబినేట్ హెూదాలో ఉన్న తనను ఖతం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ స్పష్టం చేశారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మహాముత్తారం మండలం, మహాముత్తారం, మహబూబ్ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల మీనాజీపేటలో ముత్తారం మండలం ఓడేడ్‌కు చెందిన మాజీ నక్సలైట్,సర్పంచ్ ఇక్కడి బీఆర్ఎస్ నాయకులతో గొడవ పడి వేలుకు చిన్న గాయం చేసుకుని అరే పుట్ట మధూ నీ అంతుచూస్తా...కాంగ్రెస్ కార్యకర్తల్లారా బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై దాడులు చేయండి అంటూ నినాదాలు చేసిన తీరులో ఎంత కుట్ర దాగి ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మీనాజీపేటలో జరిగిన సంఘటనలో తన అంతుచూస్తానని మాట్లాడటం వెనుక పెద్ద కుట్ర ఉందని,ఓ బీసీ బిడ్డగా ఈ స్థాయికి ఎదిగితే శ్రీధర్‌బాబు తనను అడ్డు తొలగించుకోవాలని చూస్తున్నాడని అవేధన వ్యక్తం చేశారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ఈ ప్రాంతంలోని ప్రజలకు అనేక సేవలు చేశానని, అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లు, హైదరాబాద్‌లో చదువుకునే పేద విద్యార్థులకు హస్టల్ వసతి కల్పించి రూపాయి ఖర్చు లేకుండా చదివించే బాధ్యత తనదేనన్నారు. అంతేకాకుండా గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీచేయించి మూడు లక్షలతో పాటుతాను సొంతంగా కొంత సాయం చేసి ఇంటి నిర్మాణాలు చేయించి ఇస్తానని హమీ ఇచ్చారు. పథకాలు,సేవలు ముందుకు సాగాలంటే కేసీఆర్ సర్కార్ రావాలన్నారు.గొప్పగా ఆలోచన చేసి తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఐదేండ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

36వ డివిజన్‌లో కోరుకంటి ఉజ్వల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న కోరుకంటి ఉజ్వల

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

రామగుండం కార్పోరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో శనివారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమార్తె కోరుకంటి ఉజ్వల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. డివిజన్ ప్రజలకు రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభు త్వం, ఎమ్మెల్యే చందర్ చేసిన అభివృద్ధిని వివరించారు. రామగు ండం నియోజ కవర్గంలో గత 5 ఏళ్లుగా ఎమ్మెల్యే చందర్ ఎంతగానో అభివృద్ధి చేశారన్నారు. రామగుండం నియోజ కవర్గంలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రెండో సారి గెలువ బోతున్నారన్నారు. 14వ డివిజన్ లక్ష్మీపురంలో పొన్నం రాజ మణి ఆధ్వర్యంలో జ్యోతి, లక్ష్మి, పద్మ, మరియమ్మ, వాణి, కంది స్వరూపతో పాటు 50 మంది మహిళలు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కోరుకంటి ఉజ్వల గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కృష్ణవేణిలో మాక్ పోలింగ్


నామినేషన్ దాఖలు చేస్తున్న విద్యార్థిని

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హైస్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు ఎన్నికల కార్యక్రమం పట్ల అవగాహన కల్పించడానికి నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజూల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు తీర్పులను ప్రభుత్వాలు అమలు చేయాలి

- ఉల్లి మొగిలి


కర పత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:

సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు తీర్పులను ప్రభుత్వాలు అమలు చేయాలని ఎస్సీకేఎస్, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఉల్లి మొగిలి డిమాండ్ చేశారు. శనివారం ఆర్టీ-2 డివిజన్ ఓసీపీ-3 సీహెచ్‌పీలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు రాజకీయ పార్టీలు కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై నిర్దిష్ట హామీలను ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఉల్లి మొగిలి మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న జరుగుతున్న శాసనసభ ఎన్నికలకు వివిధ రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టో ప్రకటించాయి. కానీ అందులో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల గురించి ఏ రాజకీయ పార్టీ కూడా నిర్దిష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాజేష్,రామస్వామి, మల్లేష్ భూమయ్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జగిత్యాల
ఆదివారం | 26 నవంబర్ 2023 | www.navatelangana.com

అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఎదురుగాలి

- పార్టీలో కొత్త నాయకుల చేరికతో అసంతృప్తిలో పాతకాపులు
- ప్రచారానికి కనిపించని జనం
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ -ఎండపల్లి

ధర్మపురి నియోజకవర్గంలో పరిస్థితులు రోజురోజుకు మారిపోతున్నాయి. మొదట్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉన్నా జోష్ పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో తగ్గిపోతోంది. గెలుపే లక్ష్యంగా అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేరికలపై దృష్టి పెట్టారు. ఇతర పార్టీల నుంచి భారీగా నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంతో పరిస్థితి తలకిందులైంది. పార్టీలోకి కొత్త వారు రావడంతో పాతవారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థికి తల నొప్పిగా మారిందనే చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది.

ఉమ్మడి వెల్లటూర్ మండలంలో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉండడంతో పార్టీలో శ్రేణులలో కొత్త జోష్ వచ్చింది. కాని అది కాస్త ముడునల్ల ముచ్చటగానే మిగిలింది. కొత్త నాయకులు పార్టీలో చేరడంతో గ్రామ శాఖ నుంచి మండల స్థాయి నేతలకు కూడా ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండానే పార్టీ కార్యకలాపాలు, ప్రచారాలు చేస్తున్నారని పాతవారు తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేస్తున్నారు. కొత్తవారి చేరికలు అధికమవుతుండడంతో పార్టీని



అంటిపెట్టుకుని ఉన్న నాయకుల్లో అంతృప్తి జ్వాలలు చెలరేగుతున్నాయి. నివురు గప్పిన నిప్పులా ఉన్న ఈ అసమ్మతి ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంటుందన్న ఆందోళనలో పార్టీ శ్రేణులు ఉన్నారు. హస్తం పార్టీలో చేరిన నాయకులు నియోజకవర్గస్థాయి నేతలతో కాంగ్రెస్‌లోకి కలివిడిగా కలిసిపోయే పరిస్థితులు కనిపించడకపోవడంతో అడ్లూరి లక్ష్మణ్‌కు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదని సీనియర్ నాయకుల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల కాలంలో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ బీఆర్ఎస్ నాయ కులను తిట్టినా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అధికారంలో లేక ముందే ఇలా ఉంటే గెలిచి తరువాత పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల్లో ఆందోళన వ్యక్తమౌతోంది. కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో జనంలో ఎటువంటి స్పందన కనిపించడం లేదు. లక్ష్మణ్ కుమార్ చేస్తున్న ఆరోపణలు ధర్మపురి నియోజకవర్గం ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆ పార్టీ నాయకుల్లోనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు తండోపతండాలుగా పురు షులు తరలిరాగా మహిళలు బతుకమ్మలతో తరలిరావడంతో కొందరు కాంగ్రెస్ శ్రేణులు కొప్పుల గెలుపును అంగీకరిస్తున్నారు. కింది స్థాయి కార్య కర్తలను లక్ష్మణ్‌కుమార్ అంటి పెటుకోకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు కారు గుర్తుకే ఓటు వేయమని చెప్పడం విశేషం.

తెలంగాణలో అధికారం కాంగ్రెస్ పార్టీదే..

రాజ్యసభ మాజీ ఎంపీ వీహెచ్, మాజీ ఎంపీ విజయశాంతి

నవతెలంగాణ-మల్లాపూర్

తెలంగాణలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యసభ, లోక్ సభ మాజీ ఎంపీలు విహెచ్ హనుమంతరావు, విజయశాంతి అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మొగిలిపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నరసింగరావు తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పోరాటం చేసిన ఉద్యమకారులను సీఎం కేసీఆర్ విస్మరించారని అన్నారు. ఆయన ఒక



మాట్లాడుతున్న వీహెచ్ హనుమంతరావు

నియంతల వ్యవహరిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారన్నారు. ప్రతి పనిలో కమిషన్ల పేరుతో కల్వకుంట్ల పేరు కమీషన్ల పేరుగా మారిందని ఆరోపించారు. నిజమైన తెలంగాణ వాదులను పక్కకు నెట్టి, వలసదారులకు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీకి చేతి గుర్తుకు ఓటు వేసి జువ్వాడి నర్సింగరావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, కల్వకుంట్ల సుజిత్‌రావు, కాటిపెల్లి శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ ఎలాల జలపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నందు, మల్లయ్య, నారాయణరెడ్డి, తదితరులు ఉన్నారు.

పోలింగ్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

నవతెలంగాణ-జగిత్యాల :ఎన్నికల పోలింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎన్నికల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర అన్నారు. శనివారం గొల్లపెల్లి, చిల్వ కోడూరు, ధర్మారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల్లో వసతులు, బ్యారికేడ్ ఏర్పాట్లు, పోల్ చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట పోలీస్ పరిశీలకులు వివేకానంద సింగ్ పాల్గొన్నారు.

ట్రస్టు ద్వారా గ్రంథాలయం ఏర్పాటు చేస్తాం

గడ్డం భూమరెడ్డి

నవతెలంగాణ-కథలాపూర్ :గడ్డం గంగారాం-లింగమ్మ ట్రస్టు ద్వారా భూషణ్‌రావు పేటలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఆ ట్రస్టు చైర్మన్, కథలాపూర్ మండల రైతు సంఘం అధ్యక్షుడు గడ్డం భూమరెడ్డి తెలిపారు. స్థానిక యువజన సంఘాల యువకుల కోరిక మేరకు గ్రంథాలయం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. ట్రస్టు ద్వారా గతంలో అనేక ప్రజా పయోగ పనులను చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యేలేటి మారుతి, లింగారెడ్డి, అంబటి రవి, సాగర్, నవీన్, ఆనంద్ పాల్గొన్నారు.



కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్

నవతెలంగాణ-రాయికల్

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దు అని బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మండలంలోనిరాజానగరం, ఆలూర్, వీరపూర్, ధర్మాజిపేట్, కైరిగూడెం, కట్కాపూర్, దావనపెల్లి, వస్తాపూర్ గ్రామాల్లో సంజయ్‌కుమార్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయికల్ పట్టణాన్ని మున్సిపల్‌గా చేసి అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని, ప్రతి ఒక్కరికీ బీమా చేసి, అర్హులైన మహిళలకు 3వేల పెన్షన్ ఇస్తామని, రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందజే స్తామని చెప్పారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎంపీపీ సంధ్యారాణి, జడ్పీటీసీ సభ్యురాలు జాదవ్ అశ్విని, మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

జగిత్యాలటౌన్:ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌నే కారు గుర్తుకు ఓటు వేసి

గెలిపించాలని రాజేశంగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్‌లు అనంతారం, పెంబట్ల గ్రామాల గౌడ కులస్తులను కోరారు.

సీఎం సభ ఏర్పాటును పరిశీలించిన నాయకులు

నవతెలంగాణ-జగిత్యాల

నేడు గీతా విద్యాలయం మైదానంలో జరగనున్న "ప్రజా ఆశీర్వాద సభ" ఏర్పాట్లను బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్, రాజ్య సభ ఎంపీ దామోదం రావు, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్, లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.



సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

తమ్ముడికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి



ఓట్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కుమార్తె సమత

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

తమ్ముడికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు కుమార్తె డాక్టర్ సమతారావు ప్రజలను అభ్యర్థించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, గోధూర్ గ్రామాలలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కొన్నేండ్లుగా నాన్న చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేసి సంజయ్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంటం భారతి, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచులు లింగంపల్లి గంగాధర్, సోమ ప్రభాకర్, ఎంపీటీసీ దేశెట్టి శాంతి, మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, నాయకులు కంతం రమేష్, జాజాల జగన్‌రావు, దేశెట్టి జీవన్, తోకల డేవిడ్, కోటి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటుకున్న బాపురెడ్డి



చిన్నారికి లక్ష రూపాయల డిపాజిట్ బాండ్ అందజేస్తున్న బాపురెడ్డి

నవతెలంగాణ-కథలాపూర్

కథలాపూర్ మండలం భూషణ్‌రావుపేట గ్రామానికి చెందిన బత్తిని శ్రీకాంత్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. లక్ష రూపాయలను బ్యాంక్‌లో డిపాజిట్ చేసి బాండ్ పేపర్‌ను శ్రీకాంత్ కుటుంబానికి అందజేసి మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. కొండ ఆంజనేయులు, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గంగారెడ్డి, లింగారెడ్డి, మోహన్ గౌడ్, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి

మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భుమన్న



మాట్లాడుతున్న భూమన్న

నవతెలంగాణ-మల్లాపూర్

ఎస్సీ, ఎస్టీ కేసు లొట్టపీసు కేసు అని అవమానించిన నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌ను ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భుమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ బీజేపీ పార్టీతోనే సాధ్యమవుతుందని అనడం హాస్యాస్పదమని అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీకి పని చేసిన మందకృష్ణ మదిగ ఇప్పుడు బీజేపీ పార్టీకి ఓటు వేయమని దళితులను కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు.బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని చెబుతున్నా మందకృష్ణ ఆ పార్టీకి ఓటు వేయాలని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలలో రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. అర్వింద్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బదినపల్లి ప్రేమ్ పెద్దిరెడ్డి లక్ష్మణ్, నల్ల రాజేశ్వర్, మేకల సతీష్, బీక్షపతి, మాట్ల శ్రీనివాస్, అశోక్, లక్పతి, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ 5
పెద్దపల్లి
ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

ఆశీర్వదించి.. గెలిపించండి

- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండంలో గతంలో రెండుసార్లు ఎమ్మెల్యేగా తాను చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ కార్మికులను కోరారు. సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని ఓసీపీ-5 శనివారం సోమారపు సత్యనారాయణ బాయి బాట నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులను ప్రతి ఒక్కరిని కలుస్తూ వజ్రం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, ములుగురి వీరయ్య, పిడుగు కష్ణ, రవి నాయక్, జనగామ రాయలింగు, సురేష్ పటేల్, సునీల్ కుమార్, అరవింద్ యాదవ్, కిషోర్, రాకేష్, శ్యామ్ రాజ్, కపా సాగర్, దేవి కష్ణ, యశ్వంత్, కార్తీక్, రాజేష్ నాయక్, అనిల్, తదితరులున్నారు.


ఓటు అభ్యర్థిస్తున్న సోమారపు సత్యనారాయణ

మహిళలు అన్ని రంగాలల్లో ముందుండాలి


మాట్లాడుతున్న దయ అరుణ

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్ (ఎలిగేడు)
ఎలిగేడు మండల కేంద్రంలో మహిళ సాధికారిత అధ్వర్యంలో ఎలిగేడు మండల సమాఖ్య సమావేశంలో మహిళలకు గల చట్టాలు, ప్రభుత్వ పథకాలు, పొదుపు పథకాలు, మహిళ సాధికారిత, సఖీ సేవలు, హెల్పలైన్ నంబర్ల 181, 1098, 14567, 102, 100ల గురుంచి, మహిళల పైన జరుగుతున్న లైంగిక వేధింపులు గురుంచి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం తిరుపతి, ఏపీఎం సుధాకర్, సీసీ జ్యోతి, మహిళలు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో దాసరి ప్రచారం


దాసరి మనోహర్ రెడ్డికి గొర్రె పిల్లను బహుకరిస్తున్న నాయకులు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
నియోజకవర్గంలోని గర్రెపల్లి, సాంబయ్య పల్లి, గొల్లపల్లి గ్రామాల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. గర్రెపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు వీరఘోని సుజాత రమేష్ గౌడ్ మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ బీసీ సంఘం నేత రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మహిళలు అధిక సంఖ్యలో హాజరై ఎమ్మెల్యే దాసరికి బ్రహ్మరథం పట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గర్రెపల్లి గ్రామాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశానని ప్రజల ఆకాంక్ష మేరకు గర్రెపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు. అంతేకాకుండా డబుల్ రోడ్డును పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి చూపెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, గర్రెపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పురం ప్రేమ్‌చందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోదావరిఖని:
ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మికుడు గుంటి శ్రీనివాస్ గత నెల 25న ఎన్టీపీసీ ప్రాజెక్టు యూని ట్-4లో విధులు ముగించు కొని ఇంటికి వెళుతున్న క్రమంలో రామ గుండం కుందనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణిం చాడు. మరణించిన గుంటి శ్రీనివాస్‌ది నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక సహాయంగా ప్లాంట్ షిఫ్ట్ ఆపరేషన్ అధికారులు, ఇంజనీర్లు 66,500రూపాయలు, యూనిట్-4 షిఫ్ట్ ఆపరేషన్ కార్మిక సోదరులు 5వేల రూపాయలు, మొత్తం 71,500 రూపాయలను శనివారం రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ, సీఐటీయూ యూనియన్ ఆఫీసులో శ్రీనివాస్ భార్య, పిల్లలకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్‌లు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

సీఎం కేసీఆర్ పాలనలోనే ప్రజా సంక్షేమం

- అధికార దాహం కోసం వస్తున్న నాయకులను తరిమికొట్టండి
- రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి


ప్రచారం నిర్వహిస్తున్న కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
ఢిల్లీ నాయకుల పాలనలో తెలంగాణ రాష్ట్ర పాలన అస్తవ్యస్తంగా తయారవుతుందని.. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25,46 డివిజన్‌లో ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు. 55యేండ్ల కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలతో ప్రజల జీవనం సాగిందని అన్నార. మంచి ప్రభుత్వానికి గొప్ప నాయకునికి రాష్ట్ర ప్రజలు ఎప్పుడు అండగా నిలుస్తారని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే చందర్ ఇంటింటా ప్రచారం చేపడుతూ.. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, నాయకులు నడిపెల్లి మురళీధర్‌రావు, అడ్డాల రామస్వామి, నూతితిరుపతి, బిక్షపతి, జిమ్మిబాబు, చిప్పరాజేష్, ఆడెపు రాజేశంలు పాల్గొన్నారు.

మరొకసారి అవకాశం ఇస్తే పేరు నిలబెట్టేలా అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ మంథని
మరొక్కసారి అవకాశం ఇస్తే పేరు నిలబెట్టేలా అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. శనివారం మంథని మండలం ఖానాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డగా నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అనేక మంచి పనులే చేశానని, ఎంతో మందికి సాయం అందించానని అయినా కాంగ్రెస్సోళ్లు తనను చెడ్డోనిగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారని మధూకర్ వాపోయారు. ఆనాడు ఎమ్మెల్యేగా,ఈనాడు జెడ్పీ చైర్మన్‌గా ఖానాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. నల్లవాగుపై కల్వర్టు నిర్మించి రైతుల కష్టాలు తీర్చామన్నారు. తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి పనులు చేశామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించు కుంటే ఐదేండ్లు ఏం చేయకుండా మళ్లీ ఓట్ల కోసం వస్తున్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేగా ఉండి ఎవరైన పని కోసం పోతే మా ప్రభుత్వం లేదని,సాయం చేయమంటే నా దగ్గర డబ్బులు లేవని చెప్పినోళ్లు ఈనాడు ఓట్ల కోసం గడియారాలు, చీరలు, పైసలు ఇస్తున్నారని,మరి ఇప్పుడు పైసలు ఎక్కడి నుంచి వచ్చాయని ఆలోచన చేయాలన్నారు. మీ ఇంటి బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పేరు నిలబెట్టు కునేలా అభివృద్ధి,సేవలు అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

అధికారంలోకి వస్తే అన్ని వసతులు కల్పిస్తాం

- ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మంథని
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంతో పాటు మంథని నియోజకవర్గంలో ప్రజలకు అన్ని వసతులు సౌకర్యాలను కల్పిస్తామని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం మంథని నియోజక వర్గంలోని కాటారం,మహా ముత్తారం,మండలంలోని పలు గ్రామాల్లో శ్రీధర్ బాబు ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం,అర్హులకు రేషన్ కార్డులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పకుండా అమలు చేస్తుందని ఆయన అన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని, రైతులకు ఉచితంగా విద్యుత్‌ను కాంగ్రెస్ ప్రభుత్వమే అందించిందన్నారు. మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మొదటి ఏడాదిలోనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేస్తాం అని హామీ ఇచ్చారు.ప్రతి ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తామన్నారు.

ఎంపీపీ నోరు అదుపులో పెట్టుకో


మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని.
మంథని ఎంపీపీ నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ పార్టీ మంథని మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్ అన్నారు.శనివారం మంథనిలోని ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీ యంగా భూస్థాపితమైన కొండ శంకర్‌ను చేరదీసీ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా ఎంపీటీసీగా ఎంపీపీగా చేసి రాజకీయ జీవితాన్ని మళ్లీ అందించిన గొప్ప వ్యక్తి పుట్ట మధూకర్ కాదా అని ప్రశ్నించారు. పుట్ట మధూకర్ ఆర్థిక సాయంతో పాటు,రాజకీయ లబ్ది పొంది నేడు ఆయనపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎంపీపీ కొండ శంకర్ విలోచావరం గ్రామంతో పాటు మండలంలోని ప్రజలందరికీ తెలుసునని ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు బడికల సది, ఆరిఫ్, ఇర్ఫాన్,నాంపల్లి దేవయ్య,రవీందర్ రెడ్డిలు ఉన్నారు.

సోమారపునకు ముున్నూరు కాపు మహాసభ మద్దతు


సోమారపు సత్యనారాయణకు మద్దతు తెలుపుతున్న మున్నూరు కాపు నాయకులు

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణకు తెలంగాణ మున్నూరు కాపు మహాసభ మద్దతు తెలిపింది. స్థానిక గౌతమీనగర్‌లోని సోమారపు సత్యనారా యణ నివాసంలో జరిగిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యుడిగా గెలిపించాలని తెలంగాణ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావంతుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భావించే సోమారపు సత్యనారాయణ వజ్రం గుర్తుకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.కార్యక్రమంలో మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు కొండూరు వినోద్, సెక్రటరీ కొంతం సురేష్, ఆయిల్ శ్రీనివాస్, జై సత్యనారాయణ తదితరులున్నారు.

కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

నవతెలంగాణ-మంథని

అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్,మంథని,పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు సి.ఎన్.శ్రీధర తో కలిసి కౌంటింగ్ నిర్వహణపై అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి, మంథని,రామగుండం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 5 ఈవీఎంలను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి,వీవీ ప్యాట్ల ఓట్ల లెక్కింపు చేయడం జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ హాల్లో అధికారులు,సిబ్బంది మౌనంగా ఉండాలని, ప్రశాంతంగా వ్యవహరించాలని, ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికి ప్రశాంతంగా లెక్కింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, రామగుండం, మంథని,పెద్దపల్లి రిటర్నింగ్ అధికారులు జే.అరుణ శ్రీ, వి.హనుమా నాయక్,సి. హెచ్. మధుసూధన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు..

నవతెలంగాణ-గోదావరిఖని:



కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు.. జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శనివారం ఎమ్మెల్యే చందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే చందర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటుతో రైతులకు సంక్షేమం జరగడంతో పాటు, మత్స్య సంపదపై ఆధారపడుతున్న గంగపుత్ర, బెస్త కులస్తులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. ధర్మాజీ లక్ష్మణ్, నర్సింగ్, విజయ్, రమేష్, నారాయణ, గణేష్, సదానందం, రజని కుమార్, కమలాకర్, నరేష్, పవన్, చంద్రం, సతీష్, కుమార్, సందీప్, జనార్ధన్, శ్రీనివాస్, బక్కయ్య, తిరుపతి, రమేష్, యుగేందర్ తదితరులు బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు.

కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నవ తెలంగాణ -పెద్దపల్లి

కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ పిలుపునిచ్చారు. శనివారం కేవీపీఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ దళితుల్లో చైతన్యం కల్పించడం కోసం ప్రజాసంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పెద్దపల్లిలో కోటి సంతకాల సేకరణ కోటి సంత`కాల సేకరణతో ఛలో ఢిల్లీ డిసెంబర్ 4న నిర్వహించనున్నట్లుగా తెలిపారు. కోటి సంతకాల సేకరణ 26న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నియోజకవర్గ బ్లాక్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా సందీప్ గౌడ్



నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మంథని

మంథని నియోజకవర్గ (బి)బ్లాక్ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షునిగా కెక్కర్ల సందీప్ గౌడ్ నియమకమైనారు. సందీప్ గౌడ్ నియామకాన్ని రాష్ట్ర అద్యక్షుడు బల్మూరి వెంకట్ నియామకం మేరకు ఆ పత్రాన్ని ఏఐసీసీ సెక్రెటరీ,ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అందజేశారు.

కోరుకంటి చందర్ గెలుపును ఆపలేరు

నవతెలంగాణ-యైటింక్లయిన్ కాలనీ:



ఎవరెన్ని కుట్రలు చేసినా రామగుండంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గెలుపును ఆపలేరని బీఆర్ఎస్ 8వ కాలనీ మహిళా అధ్యక్షురాలు బీమానాతి విజయా చంద్రశేఖర్ అన్నారు. 8వ కాలనీలో శనివారం ఆమె గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుజాత, లలిత, లత పద్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతారు

మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:

ఆరు గ్యారెంటీ పథకాలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపో తారని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఈ 10 సంవత్సరాలలో ప్రజలు రైతాంగం ఏనాడు కూడా కరెంటు కష్టాలు పడలేదని, రోజుకు మూడు గంటల కరెంటు ఇస్తానన్న కాంగ్రెస్ కావాలా... 24 గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ కావాలా ప్రజలు ఆలోచించి తేల్చుకోవాలని అన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, మంచినీటి ట్యాంకు లతో పాటు మౌలిక వసతులు కల్పించానని అన్నారు. రాష్ట్ర ప్రభు త్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు కొనసా గాలంటే కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

కార్యక్రమంలో ఎంపీపీ ముత్తయ్య, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోతుపేద్ది కిషన్ రెడ్డి, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు, మాజీ ఎంపీపీ రైతుబంధు మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి,పాల్గొన్నారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలందరికి కృతజ్ఞతలు

రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్



మాట్లాడుతున్న రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:

గోదావరిఖనిలో జరిగిన సీఎం కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, సహకరించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ ధన్యవాదాలు తెలిపారు. శనివారం గోదావరిఖని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పది ఏళ్లుగా రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న సీఎం కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలిపేందుకు సుమారు 50 వేల మంది లబ్ధిదారులు, సహా మొత్తం 80 వేల మంది సభకు హాజరైనట్లు తెలిపారు. నూతన పరిశ్రమల స్థాపనతోపాటు స్థానిక సమస్యలను పరిష్కరించి నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించేలా సహకరిస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. పదేళ్ల కాలంగా జరుగుతున్న అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించేలా ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ రమణారెడ్డి, కో-ఆప్షన్ మెంబర్లు వంగ శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, నాయకులు కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావులు పాల్గొన్నారు.

28న జిల్లా సబ్ జూనియర్స్ జూడో జట్ల ఎంపిక

నవతెలంగాణ-సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో 28న కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ బాల బాలికల జూడో జట్ల ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా జూడో సంఘం ప్రధానకార్యదర్శి సిలివేరి మహేందర్ తెలిపారు. బాలురు 30కేజీ, 35కేజీ, 40కేజీ, 45కేజీ, 50కేజీ, 55కేజీ, 60కేజీ, 66కేజీ, 66కేజీ లపై, బాలికలు 28కేజీ, 32కేజీ, 36కేజీ, 40కేజీ, 44కేజీ, 48కేజీ, 52కేజీ, 57కేజీ, 57 కేజీల పై విభాగంలో ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 2009 నుంచి 2011 సంవత్సరాల మధ్య పుట్టిన వారు అర్హులని పేర్కోన్నారు. జిల్లా స్థాయి పోటిల్లో రాణించిన క్రీడాకారులను డిసెంబర్ 5,6 తేదీల్లో పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరుగనున్న 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ బాలబాలికల జూడో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ

కరీంనగర్

ఆదివారం | నవంబర్ 26, 2023 | www.navatelangana.com

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ - కరీంనగర్

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల కోసం పకడ్బందీ చర్యలను చేపట్టాలని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సెక్టోరల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ప్రతి సెక్టోరల్ అధికారి పది నుంచి పదిహేను పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, సెక్టోరల్ అధికారులకు అందుబాటులో బీఎల్ఓ, ఎంపీడీఓలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఈవీఎం సమస్యలు వస్తే వెంటనే సరిచేసి ఇవ్వాలని, సమస్య పరిష్కారం కాకపోతే ఈవీఎంను మార్చాలని సూచించారు. ప్రతి సెక్టోరల్ అధికారి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలను కనీసం 3సార్లైన సందర్శించి అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల యంత్రాలను జాగ్రత్తగా పోలీసు భద్రతతో ఆయా నియోజకవర్గాల రిసెప్షన్ సెంటర్లకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మావతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మాధవి, మాస్టర్ ట్రైనర్లు, సెక్టోరల్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి

ఓటు హక్కు చాలా విలువైంది

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైందని, ప్రగతికి సూచికని అందుకు 18 సంవత్సరాలు నిండిన వారు విలువైన హక్కుగా భావించి ఓటును వేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్‌లోని స్థానిక తెలంగాణ చౌక్ వద్ద ఓటర్లలో చైతన్యం పెంపొందించడానికి, ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రచారం చేయడానికి ఓటర్ల ఫ్లాష్ మాబ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మట్లాడుతూ.. ఈ నెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో నిర్వహింపబడే శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడమే కాకుండా ఓటింగ్ శాతాన్ని పెంపొందించే విధంగా చేయూతనివ్వాలని, ఇతరులకు ఓటు హక్కు యొక్క విలువను తెలియపర్చాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 250 మంది విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పలు నృత్యాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పలు ఓటరు చైతన్య నినాదాలు ఆలోచింప చేశాయి. ఓటరుగా, బాధ్యతాయుతమైన పౌరునిగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివేకానందలో యువ ఓటర్లకు అవగాహన



నవతెలంగాణ - కరీంనగర్ : కరీంనగర్‌లోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'నేను తప్పక ఓటు వేస్తాను కానీ డబ్బుకు ప్రలోభ పడి కాదు, మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుగా కావాలి' అనే నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్.శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు. యువ ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు సంస్థ వ్యవస్థాపకుడు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని, దాన్ని ప్రతి ఒక్కరు ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా నీతి నిజాయితీ గల నాయకుని ఎన్నుకోవాలని, తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వేణుగోపాల్‌శర్మ, మునిగోపాల్, అధ్యాపకులు డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ అలీఖాన్, డాక్టర్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సొంతగూటికి కాట్నపెల్లి ఎంపీటీసీ కట్టెకోల తారలక్ష్మణ్



నవతెలంగాణ - చొప్పదండి : మండలంలోని కాట్నపెల్లి ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు కట్టేకోల తార, లక్ష్మణ్ బీఆర్ఎస్ నుండి సొంతపార్టీ కాంగ్రెస్‌లో చేరారు. వారికి శనివారం చొప్పదండి కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. గతంలో కాట్నపెల్లి గ్రామం నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా కట్టేకోల తారలక్ష్మణ్ ఎంపీటీసీగా గెలుపొందారు. లక్ష్మణ్ మార్కెట్ డైరెక్టర్‌గా పని చేశారు. వీరితోపాటుగా మాజీ మార్కెట్ డైరెక్టర్లు కుమార్, స్వామీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, మునిగాల చందు పాల్గొన్నారు.

'ఓటుహక్కు అందరు వినియోగించుకోవాలి'



నవతెలంగాణ - సైదాపూర్ : ఓటు హక్కు అందరు వినియోగించుకోవాలని మండలంలోని జెడ్పీహెచ్ఎస్ వెన్నంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం అవగాహన కల్పించారు. ఓటు హక్కు వినియోగం ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు. డమ్మీ ఈవీయం మిషన్ ద్వారా గ్రామంలో, పరిసర ప్రాంతాలలో ప్రజల వద్దకు వెళ్లి నవంబర్ 30న ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆర్.ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయలు కేతిరి శ్రీనివాస్‌రెడ్డి, జై గోపాల్ సింగ్, పి.ప్రవీణ్ కుమార్, ఎం.శ్రీనివాస్, వి.శారదా దేవి, రవీందర్, సిఆర్‌పి రమేష్, క్రాఫ్ట్ టీచర్ నళిని పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనా సదస్సు



నవతెలంగాణ - భగత్‌నగర్ : రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్ ఆధ్వర్యంలో నగరంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహం, షెడ్యూల్డ్ కులాల కళాశాల బాలికల వసతి గృహం సందర్శించి న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు భారత రాజ్యాంగం బాలికలకు కల్పిస్తున్న హక్కులు, వివిధ చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ తణుకు మహేష్, వసతి గృహం వార్డెన్ శ్రీదేవి పాల్గొన్నారు.

చరిత్ర, సంస్కృతులను అధ్యయనం చేయాలి



నవతెలంగాణ - కరీంనగర్ : తెలంగాణ వారసత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవాన్ని ఈ నెల 19 నుంచి 25 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రభుత్వ వారసత్వ సహాయ సంచాలకులు నాయిని సాగర్ అన్నారు. శనివారం స్థానిక మ్యూజియం ఆవరణలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. విజ్ఞాన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు మ్యూజియాన్ని సందర్శించి, సభలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా కరీంనగర్ శ్రీరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల చరిత్ర విభాగాధిపతి కే.సుధాకర్, ప్రముఖ చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్రశర్మ, చరిత్రకారులు సముద్రాల సునీల్, డాక్టర్ కుమార స్వామి, ఉపన్యాసకులు ఎ.రాంకిషన్, జీ.రాజేందర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత, న్యాయవాది ఏ.కిరణ్ కుమార్ హాజరై మాట్లాడారు. వారోత్సవాలలో వివిధ పాఠశాలల, డిగ్రీ కాలేజీల విద్యార్థు లకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవితేజ, కార్యాలయ సహాయకులు ఎండీ గౌస్, విజ్ఞాన్ పాఠశాల ఉపాధ్యాయుడు రాజు పాల్గొన్నారు.

రవిశంకర్‌కు ఓటువేయాలని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ప్రచారం



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కర్రే శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. నవంబర్ 30న కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కోరారు. బీఆర్ఎస్ వై మండల ప్రధాన కార్యదర్శి అనిల్, శ్రీనివాస్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

'సర్వే నెం.578లో భూమిని పట్టాదారులకే ఇవ్వాలి'

నవతెలంగాణ - భగత్‌నగర్ : కరీంనగర్ నగరం పద్మనగర్ పరిధిలోని సర్వే నెంబర్ 578లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని పట్టాదారులకే ఇవ్వాలని హైకోర్టు అడ్వకేట్ ఖాజా అహ్మద్, పట్టేదారులు పొన్నం శ్రీధర్, పొన్నం రాజేశు అన్నారు. శనివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ ప్రస్తుతం పద్మనగర్‌లో 7ఎకరాల 37గుంటల భూమిని 1978లో అప్పటి హస్నాపూర్ గ్రామ పరిధిలో ఉండేదని, ఈ భూమిని లోయర్ మానేరు డ్యాంలో ముంపునకు గురవుతుందని, వ్యవసాయానికి పనికిరాదని ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నదని తెలిపారు. అప్పుడు పట్టాదారులకు ఎలాంటి పరిహారం కూడా అందలేదని తెలిపారు. అనంతరం పోలీసు అమరవీరులకు నివాస స్థలాలకు కేటాయించారని తెలిపారు. దీనిపై పట్టాదారులమైన తాము హైకోర్టులో డబ్ల్యూపీ నెంబర్ 7437/2023 ద్వారా కేసు వేశామన్నారు. ఈ కేసు ప్రస్తుతం హైకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉంది. కానీ ఆ భూమిలో పద్మనగర్ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, కొట్టె మల్లేశం బీఆర్ఎస్ నాయకులు మంత్రి అండదండలతో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. పట్టాదారులమైన తాము అడగడానికి వెళితే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు తప్పుడు ప్రొసీడింగ్లు తీసుకువచ్చి మంత్రితో హడావుడిగా వివిధ యూనియన్లకు ఇచ్చారన్నారు. ఇట్టి భూమికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్లో ఉన్నప్పటికీ రాజకీయంగా లబ్ది పొందడానికి ఇలాంటి చర్యలు తీసుకుంటున్నారు. కేసుకు సంబంధించి హైకోర్టు కలెక్టర్‌ను విచారణ చేయాలని ఆదేశించిందని తెలిపారు. గతంలో ఆ భూమిలో కేసుకు సంబంధించిన వివరాలతో బోర్డులు ఏర్పాటు చేశారని, కానీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్ దౌర్జన్యంగా తీసేయించాడని ఆరోపించారు. కార్పొరేటర్ మంత్రి అందండలతో భూకబ్జాలకు పాల్పడుతున్నారని, అతనితో మాకు ప్రాణ భయం ఉన్నదని తెలిపారు.

కృష్ణవేణిలో విద్యార్థుల కెప్టెన్, వైస్ కెప్టెన్ ఎన్నిక



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్లో శనివారం విద్యార్థుల కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవులకు ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలలో కెప్టెన్‌గా జి.మేఘనారెడ్డి 9వ తరగతి, వైస్ కెప్టెన్‌గా టి.హరికృష్ణ ప్రసాద్ 8వ తరగతి ఎన్నికయ్యారు. గెలుపొందిన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్ లింగారావు ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్‌రెడ్డి, ఇన్‌చార్జి శంభయ్యా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థులను ఓడించండి

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - హుజురాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తుందని.. ఆ పార్టీ అభ్యర్థులను ప్రజలు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి కోరారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... బీజేపీ మ్యానిఫెస్టో మోసపూరితంగా ఉందన్నారు. రైతు వ్యతిరేక 3 నల్ల చట్టాలు తెచ్చి 700మంది రైతులను పొట్టనపెట్టుకున్న విషయాన్ని రైతులు ఇంకా మర్చిపోలేదని, 29 చట్టాలను 4లేబర్ కోడ్‌లుగా చేస్తోందని, కార్మికుల హక్కులను కాలరాస్తుందని విమర్శించారు. నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్ల డబ్బులు తెచ్చి పేద ప్రజలకు పంచుతామన్నారని వెనక్కి తెచ్చారా అని ఎద్దేవా చేశారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. 2021లో జరపాల్సిన జనాభా లెక్కల సేకరణను వాయిదా వేయడమే కాకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల గణనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దళితులపై, మహిళలపై దాడులు జరగని రోజు లేదని విమర్శించారు. 2014లో ఆకలి సూచికలో 125 దేశాల్లో 104వ దేశంగా ఉన్న భారతం దేశం నేడు 111వ స్థానానికి దిగజారిందని అన్నారు. దేశంలో పెద్ద ఎత్తున పేదలు ఆకలితో అలమటిస్తున్నారని.. వారి సమస్యలు పరిష్కరించకుండా కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాలను వారి ఖాతాలో వేసుకుని ఎన్నికల సందర్భంగా ఓటర్లను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి కాదని విమర్శించారు. బీజేపీ మోసపు ఉపన్యాసాలను రాష్ట్ర ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పీడితుల సమస్యలపై ప్రభుత్వాలు నిలదీసేది కమ్యూనిస్టులేనన్నారు. ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తూ, ప్రజల మధ్య ఉద్రిక్తతలు రెచ్చగొడుతూ మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదని, నియంతృత్వ చట్టాలను తీసుకొస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ పార్టీ చెప్పినట్లు అధికారంలోకి వచ్చే పరిస్థితి లేనప్పటికీ గెలవగలిగే చోట ఆ పార్టీని గెలవకుండా చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. బీజేపీని ధీటుగా ఎదుర్కొనే అభ్యర్థికి సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మారెడ్డి రాజిరెడ్డి, జమ్మికుంట జోన్ కార్యదర్శి శీలం అశోక్, జోన్ నాయకుడు గుండేటి వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

వెర్రి పుష్పాలను ఏరిపారేయండి..

- **హుజురాబాద్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే**
- **కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు**



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

మాయమాటలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న పువ్వు పార్టీలను నియోజకవర్గం నుండి తరిమికొట్టాలని, గతంలో కల్లిబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్, బీజేపీ ఎర్రి పుష్పాలను ఏరిపారేయాలని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్‌బాబు అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతులగూడెం, అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనని విమర్శించారు. నియోజకవర్గంలోని ప్రజలందరి కష్టాలలో తోడుంటా అని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని అని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించిందని, ప్రజలకు చేసింది ఏందని ప్రశ్నించారు. మ్యానిఫెస్టో రూపొందించిన తర్వాత తాము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400కి ఇస్తాను అనడం విడ్డూరంగా ఉందన్నారు. పదేండ్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చిందని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని హమాలీ కార్మికుల సంక్షేమం కోసం హమాలీ బోర్డ్ ఏర్పాటు కోసం కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాటిచ్చి నెరవేర్చే తత్వం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని మీ ఇంటికి చేర్చేబాధ్యత తీసుకుంటానని మాట ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. ఏడుసార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన వ్యక్తి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక్క రూపాయి నిధులను సైతం తీసుకురాలేదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, తుమ్మేటి సమ్మిరెడ్డి, పొన్నగంటి మల్లయ్య, దాసరి భూమయ్య, అరుకాల వీరేశలింగం, మొలుగూరి సదయ్య, కసుబోసుల వెంకన్న, ఎగ్గని శ్రీనివాస్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

రెనే హాస్పిటల్‌లో ఈహెచ్ఎస్ వైద్యసేవలు



సన్మానిస్తున్న సంఘ బాధ్యులు

నవతెలంగాణ - కరీంనగర్ : రెనే హాస్పిటల్‌కు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈహెచ్ఎస్) అనుమతి లభించిన సందర్భాన్ని పురస్కరించుకొని హాస్పిటల్ చైర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామిని టీఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డి, సంఘ బాధ్యులు కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగి ప్రజలకు ఉత్తమ నాణ్యమైన వైద్యసేవలు అందిస్తున్న రేనె హాస్పిటల్‌కు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఈహెచ్ఎస్ ద్వారా చికిత్స చేయుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లభించడం వల్ల ఉమ్మడి జిల్లా ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. అనంతరం వివిధ మండలాల నుంచి విచ్చేసిన టీఎస్టీయూ బాధ్యులు, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగారు స్వామికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్టీయూ రాష్ట్ర బాధ్యులు బండ నరసింహా రెడ్డి, పాలోజి రవీందర్, కాలువ లక్ష్మణ్, ఆర్.సీతారాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కే.సత్యనారాయణ, అన్నాడి లక్ష్మారెడ్డి, మక్సుద్ అహ్మద్, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలమ దాసరి రవి, కరీంనగర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కటకం అశోక్ కుమార్, కృష్ణారెడ్డి, గోపాల్, శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిట్ పోల్స్‌పై కేంద్ర ఎన్నికల సంఘం నిషేధం

- **పోలింగ్‌కు 48గంటల ముందు నుంచి డ్రై డే నిర్వహణ**
- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

నవతెలంగాణ - భగత్‌నగర్ : ఈ నెల 30 నిర్వహించే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు 48 గంటల ముందునుంచి సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి సర్వేలు, ఎన్నికల సంబంధించిన వార్తలు ప్రచురించడానికి వీలు లేదని.. పోలింగ్ రోజు పత్రికలలో జారీ చేసే ఎన్నికల సంబంధిత ప్రకటనలకు ఎంసిఎంసి అనుమతి తప్పనిసరని కరీంనగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. పోలింగ్‌కు 48 గంటల ముందు నుంచి జిల్లాలో డ్రై డే తప్పకుండా పాటించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి నవంబర్ 28 సాయంత్రం 5 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ నిర్వహిస్తామని తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో ఎలాంటి సర్వేలు, ఒపినియన్ పోల్స్, నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్చలు, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, నవంబర్ 30న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలో జారీ కోసం ముందస్తుగా ఎంసీఎంసీ అనుమతి తీసుకోవాలని అన్నారు. ఉత్తర్వులను ఉల్లంఘించిన ఎలక్ట్రోరోల్ చట్టం ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండు ఉంటాయని తెలిపారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 126 1(ఎ) ప్రకారం సాధారణ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయం నవంబర్ 30 సాయంత్రం 5 గంటలకు ముందు 48 గంటలు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్నికల సమాచారం, ఒపీనియన్ పోల్ లేదా ఇతర పోల్ సర్వేల ఫలితాలను ప్రదర్శించడంపై ఎన్నికల సంఘం నిషేధం విధించినట్లు తెలిపారు. సైలెన్స్ పీరియడ్‌లో మద్యం షాపులు, బార్లు, రెస్టారెంట్లు ఆ సమయంలో విక్రయాలు జరపరాదని, కార్యకలాపాలు మూసివేయాలని తెలిపారు.

స్థానిక బిడ్డను ఆశీర్వదించండి..

- **నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా**
- **60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేయలేదు**
- **మోసపోతే గోస పడుతాం**
- **చొప్పదండి బీఆర్ఎస్ పార్టీ సుంకె రవిశంకర్**





నవతెలంగాణ - రామడుగు

'స్థానిక బిడ్డను నన్ను ఆశీర్వదించండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తాను' అని చొప్పదండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అందరికి అందుబాటులో ఉంటున్న, ఏ ఆపద వచ్చినా అండగా నిలుస్తున్నాని అన్నారు. 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేయలేదన్నారు. మాయమాటలతో ఎంతోమంది వస్తున్నారని.. నమ్మి మోసపోతె గోసపడుతామన్నారు. గతంలో స్థానికేతరులు గెలిచి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డను, ఈ మట్టిలోనే కలుస్తాను.. ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు 400మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్విండో చైర్మన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చాడ ప్రభకార్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్‌రెడ్డి, నాయకులు గంట్ల జితెందర్‌రెడ్డి, జూపాక కరుణాకర్, పంజాల జగన్‌గౌడ్, అబ్దుల్ అజీజ్, కొత్త వెంకటేష్, సర్పంచులు, ఎంపిటీసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రెండుసార్లు ఓడిపోయాను, ఒక్కసారి గెలిపించండి

జీవితాంతం సేవ చేస్తాను..

కాంగ్రెస్ చొప్పదండి అభ్యర్థి మేడిపల్లి సత్యం





నవతెలంగాణ - రామడుగు

రెండుసార్లు ఓడిపోయాను, ఒక్కసారి ఆశీర్వదించి చేతు గుర్తుకు మీ అమూల్యమైన ఓటేసి గెలిపించండి, జీవితాంతం సేవ చేస్తానని కాంగ్రెస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గ అభ్యర్థి మేడిపల్లి సత్యం కోరారు. మండలంలోని దేశరాజుపల్లి, మోతె, రుద్రారం, రంగసాయిపల్లి, లక్ష్మీపూర్, వెంకట్రావుపల్లి, గుండి, రాంచంద్రాపూర్, చిప్పకుర్తి, శ్రీరాములపల్లి, తిర్మలాపూర్, రామడుగు, కొక్కెరకుంట, వన్నారం గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేసి మాట్లాడారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా చొప్పదండి ఎమ్మెల్యే రవిశంకర్ నిలిచాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ, 500 రూపాయలకే సిలిండర్, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర చెల్లిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ పెంచడంతో పాటు, అంబేడ్కర్ అభయ హస్తం పథకం కింద ప్రతీ కుటుంబానికి 12 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహ పథకం కింద 5లక్షల రూపాయల సహాయం అందిస్తామన్నారు. అదేవిధంగా దళిత, గిరిజనులకు 6 లక్షల రూపాయలు చెల్లిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలుచేస్తామని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులుకు, కౌలు రైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేస్తామన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచితవిద్యుత్ ఇస్తామన్నారు. యువ వికాసం కింద విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. చేయూత పథకం కింద రూ.4000 నెలవారీ ఫించన్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా అమలు చేస్తామని చెప్పారు. రెండు సార్లు ఓడిపోయాను.. ఈసారి తనను ఆశీర్వదించి గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు మద్దతు తెలుపాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో దేశరాజుపల్లి సర్పంచ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కోల రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, గోపాలరావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న, నాయకులు వీర్ల నర్సింగారావు, ఉప్పుల అంజనీప్రసాద్, మాడుగుల రత్నాకర్‌రెడ్డి, కంకణాల శ్రీనివాస్, ఎండీ.రసూల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెర ముందు జై.. తెర వెనుక నై.!

- పార్టీలో ఉంటూనే ప్రత్యర్థికి తోడ్పాటు
- భారీగా చేతులు మారుతున్న నగదు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

ప్రచారానికి మరో 3 రోజులు మాత్రమే సమయం ఉండటంతో గెలుపు కోసం ప్రధాన పార్టీ అభ్యర్థులు సామ, దాన, భేద, దండోపాయాలు అనుసరిస్తున్నారు. గెలవడానికి అందివచ్చిన ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు. ప్రధానంగా 500 నుంచి వెయ్యిమంది ఓటర్లపై ప్రభావం చూపించే నేతలను తమ పార్టీల్లో చేర్చుకోవడానికి రూ.లక్షల్లో వ్యయం చేస్తున్నారు. పార్టీ మారకుండా ప్రత్యర్థితో ఉంటూనే తనకు ఓటు వేసేలా కొందరు నేతలతో అభ్యర్థులు అంతర్గత ఒప్పందం చేసుకుంటున్నారు. దీని కోసం పదవులు, డబ్బు ఆశ చూపుతున్నారు. మరి కొందరిని కొనేస్తున్నారు.

అగ్రనేతల సభలు.. ర్యాలీలు

ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ఒకసారి, మరికొన్ని చోట్ల రెండోసారి అభ్యర్థుల తరఫున కార్యకర్తలు ఇంటింటి ప్రచారం పూర్తి చేశారు. ఇంక ఇళ్లకు వెళ్లాల్సిన అవసరం లేదని కొంతమంది అభ్యర్థులు భావిస్తున్నారు. వచ్చే రోజుల్లో అగ్రనేతలను రప్పించి భారీ సభలు ఏర్పాటు చేయడం ద్వారా ఓటర్లలో మార్పు తీసుకు రావాలని అనుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు ర్యాలీలతో ఓటర్లలో అనుకూల వాతావరణం సృష్టించుకోవాలని ప్రణాళిక రచిస్తున్నారు. ఇదే కాకుండా నియోజకవర్గంలో బలమైన నేతలను తమవైపు తిప్పుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కౌన్సిలర్స్, వివిధ పదవుల్లో ఉన్న నేతలను పార్టీలోకి ఆహ్వా నిస్తున్నారు. కౌన్సిలర్స్ వస్తే



సంబంధిత డివిజన్‌లో కొంతైనా అనుకూల వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు.

కౌన్సిలర్స్... కలిసి వచ్చేవారు..

పోలింగ్‌కు గడువు కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో ఈ సమయంలో కౌన్సిలర్స్, సర్పంచులు, ఇతర నాయకులు పార్టీలు మారడానికి ఇష్టపడటం లేదు. అభ్యర్థులతో పొసగకుండా ఉన్న వారితో ఇతర పార్టీల నేతలు కొద్ది రోజులుగా చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుత పార్టీలోనే ఉంటూ పోలింగ్ రోజు తమకు అనుకూలంగా వ్యవహరించి ఓటింగ్ జరిగేలా చూడమని కోరుతున్నారు. ఇలా సహకరించేందుకు అంగీకరించిన వారికి భారీ నజరానాలు అందిస్తున్నట్టు తెలిసింది. దాదాపు ఇతర పార్టీలలోని పలువురు నాయకులు తమకు సహకరించేందుకు అంగీకరిం చారని సొంత పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వీరే కాకుండా ఇతర పార్టీల్లో బలమైన నేతలతో కూడా ప్రత్యర్థి పార్టీ నేతలు మాట్లాడుతున్నారని సమాచారం. అధికార బీఆర్ఎస్ కూడా కూడా ఇతర పార్టీల్లోని కొంతమంది బలమైన నేతలతో చర్చించి ప్రభుత్వం వచ్చిన తర్వాత నామినేటెడ్ పదవులను ఇస్తామని హామీ ఇస్తున్నట్టు తెలుస్తోంది. కొంతమంది హస్తం నేతలు పార్టీలో ఉంటూనే భారాసకు సహకరించడానికి అంగీకరించినట్టు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారం ఇపుడు కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల్లో ప్రకంపనలు రేపుతోంది. ఎవరు అనుకూలంగా కృషి చేస్తున్నారు. ఎవరు వెన్నుపోటు పొడుస్తున్నారన్న దానిపై సంబంధిత అభ్యర్థులు గందరగోళంగా ఉన్నారు. దీంతో కొంతమంది అభ్యర్థులు తాను పోటీ చేస్తున్న నియోజకవర్గంలోని నేతలందరినీ సమావేశపర్చి వివిధ హామీలు ఇస్తున్నారు. అవసరమైన మేర నగదు కూడా ఇచ్చి వారు అనుకూలంగా ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. గతంలో ఇలాగే క్రాస్ ఓటింగ్ జరగడం వల్ల ఫలితాలు తారుమారై పలువురు అభ్యర్థులు ఓటమిపాలయ్యారు.

అగ్ర నేతల పర్యటనలు ..

జిల్లాలో ఇప్పటికే ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు అగ్రనేతలు బహిరంగ సభలు, కార్నర్ మీటింగ్‌ల ద్వారా ప్రచారాన్ని పూర్తి చేశారు. ఇప్పటికే జగిత్యాలలో రాహుల్ గాంధీ కార్నర్ మీటింగ్, ధర్మపురిలో రేవంత్ రెడ్డి బహిరంగ సభ నిర్వహించారు. 18, 19 తేదీలలో జగిత్యాల, ధర్మపురిల్లో కవిత, 20న మెట్‌పల్లిలో అమిత్ షా సభలు పార్టీ శ్రేణులలో ఉత్సాహాన్ని నింపారు. నేడు జగిత్యాలలో కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

ఓటర్ స్లిప్పుల పంపిణీలో నిర్లక్ష్యం

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లాలో నాలుగు ఐసీడీఎస్ ప్రాజెక్టులు జగిత్యాల, ధర్మపురి, మల్యాల, మెట్‌పల్లిలో ఉన్నాయి. ఇందులో 1065 అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా 1001 మంది టీచర్లు, 24 మంది మిని అంగన్‌వాడీ టీచర్లు పని చేస్తున్నారు. ప్రస్తుత శాసనసభ ఎన్నికల నేపథ్యంలో వీరికి బూత్ లెవెల్ ఆఫీసర్లుగా ఎలక్షన్లకు సంబంధించి పలు విధులను అప్పగించారు. అందులో భాగంగా పోలింగ్ స్లిప్పులను, ఓటరు బుక్ లెట్, పాంప్లెట్‌లను ఇంటింటికీ పంపిణీ చేసి ఇంట్లో ఒకరి చేసంతకం తీసుకోవాలి. కానీ జిల్లాలో పలుచోట్ల



బిఎల్వోలు ఓటర్ స్లిప్పులను ఇంటింటికీ పంపిణీ చేయకుండానే తమ విధులను ముగించారు. మరికొందరు ఓటర్ బుక్లెట్లను కూడా పంపిణీ చేయడం లేదు. నిన్నటి వరకు ఓటరు స్లిప్‌లను పంపిణీ చేసి అధికారులకు తమ రిపోర్టులను ఇవ్వాల్సి ఉంది. కానీ చాలా మంది బిఎల్వోలు ఓటర్ స్లిప్పులు, ఓటరు బుక్లెట్లను సక్రమంగా పంపిణీ చేయలేకపోయారు. కానీ అధికారులు క్షేత్రస్థాయిలో ఓటర్ స్లిప్పులను సక్రమంగా పంపిణీ జరిగిందో లేదో అని తనిఖీ చేయలేక పోయారు. ఫలితంగా చాలామంది ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అందలేదు. దీని ప్రభావం తో ఓటింగ్ రోజు రసాభాసగా మారే అవకాశం కలదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఓటు హక్కు వినియోగంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-రాయికల్

పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో శనివారం అధ్యక్ష, ఉపాధ్యక్ష, క్రీడా కన్వీనర్ పోటీలకు ఎన్నికలు నిర్వహించారు. ఒక్కో విభాగంలో ముగ్గురు విద్యార్థులు చొప్పున పోటీపడ్డారు. ఈ ఎన్నికల అవగాహన ప్రక్రియలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఓటు హక్కును వినియోగించు చుకున్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడంపై విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కూడా ఎన్నికలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఎలక్షన్ ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు రిటర్నింగ్, ప్రిసైడింగ్, ఎన్నికల కమిషనర్‌గా పోలింగ్ ఏజెంట్లుగా బాధ్యతలు నిర్వహించారు. పాఠశాల స్కౌట్ విద్యార్థులు కంట్రోలింగ్ ప్రక్రియను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బాలె జయశ్రీ, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్‌కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.





వినతి పత్రం అందజేస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

అందరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలి

టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్

నవతెలంగాణ- కోరుట్ల

ఉపాధ్యాయులందరికీ పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి భూమేశ్వర్ అన్నారు. శనివారం కోరుట్ల ఎలక్షన్ ఆఫీసర్‌కు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోరుట్ల పరిధిలో ఉన్న ఉపాధ్యాయులకు ఉన్న చోటే అవకాశం కల్పించాలన్నారు. మొదట లిస్ట్‌లో ఉన్న ఉపాధ్యాయులు ఆయా నియోజకవర్గ పరిధిలో ఓటు ఉపయోగించుకోవాలని, అనివార్య కారణాల వలన వినియోగించకపోతే మరో రెండు రోజులు కూడా ఓటు వేసే అవకాశం ఇక్కడ కల్పిస్తామని ఆర్డీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు మాసం చిరంజీవి, సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో మాక్ పోలింగ్



ఓటు వేసి చిన్నారులు

నవతెలంగాణ-బుగ్గారం

బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ గ్లోబల్ హైస్కూల్‌లో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓటింగ్‌లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపల్ నక్కరాజు మాట్లాడుతూ.. ఓటు విలువ, ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాముఖ్యతను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల పట్టణంలోని 29వార్డు కౌన్సిలర్ పంబాల రాము తండ్రి నారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట అలువాల లచ్చన్న, జైనపురం రాజేందర్, జంగిలి రాజేశ్, కుక్కల శ్రీకాంత్(టిల్లు), అల్లాల ఆనంద్‌రావు, బండారి విజయ్, బీమ్ రాజ్ తదితరులు ఉన్నారు.

నలంద కళాశాలలో విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలలో టాస్క్ తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి తరఫున విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌లో టాస్క్ ఆధ్వర్యంలో జరిగిన 10 కె రన్, ఓటు కోసం ప్రతిజ్ఞ కార్య క్రమంలో భాగంగా నలంద విద్యార్థులతో ఓటు కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ గంగ ప్రసాద్, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్, టాస్క్ మెంటార్ బాలు ప్రవరాక్య, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలని సెల్ టవర్ ఎక్కిన నిరసన

నవతెలంగాణ-రాయికల్

రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన గోగుల శివ(45) తనకు ఉండటానికి సొంత ఇల్లు లేదని బిఎస్ఎన్ఎల్ టవర్ పైకి ఎక్కి నిరసన తెలిపారు. పూరి గుడిసెలో నివాసముంటున్న తనకు ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలని, లేని పక్షంలో ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,కుటుంబ సభ్యులు ప్రజా ప్రతినిధులు సర్ది చెప్పడంతో క్రిందకి దిగాడు.

